

ములుగు రూరల్ : బీఆర్‌ఎస్‌కు ఓటేయాలని అభ్యర్థిస్తున్న నాయకులు



వెంకటాపూర్ : ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ రుద్రమదేవీ అశోక్, నాయకులు

# బీఆర్ఎస్.. ప్రచార జోష్..

- ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న శ్రేణులు
- అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ..
- నాగజ్యోతిని గెలిపించాలని వినతి

ములుగు రూరల్, నవంబర్ 4 : బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని గడిగడ్డకాలనీ, శ్రీనగర్, దేవగిరిపట్నం, పత్తిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టో మినీ పోస్టర్లను పంపిణీ చేశారు. గ్రామపంచాయతీగా ఉన్న ములుగును జిల్లా కేంద్రంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని, ఈ ప్రాంత అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో నాయకులు మేర్గు సంతోష్, గరిగె రఘు, గజ్జి నగేశ్, అనుముల సురేశ్, శ్రీనివాస్, రాజు, ఎండీ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

**వెంకటాపూర్‌లో..**

వెంకటాపూర్ : మండలంలోని కేశవాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ జడ్పీటీసీ గై రుద్రమదేవీ అశోక్, బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తొగరు అశోక్, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గోవింద్ రాజుకుమార్, అన్న రవి, పెరుక నర్సింగరావు, కొలుగూరి స్వామిరావు, ఎండీ కుతుబుద్దీన్, పెరుక కోటేశ్వర్‌రావు, దేవేందర్‌రావు, సర్వోత్తంరెడ్డి, సాంబయ్య, భిక్షపతి, కృష్ణ, ఓదెలు, ఐలుకొము రు, గణేశ్, శ్రీనివాస్, రాజుకుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



మంగపేట : కోమటిపల్లిలో శ్రేణుల ప్రచారం

**మంగపేటలో..**

మంగపేట : మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతున్నది. కోమటిపల్లి, కమలాపురం, ఆకినేపల్లిమల్లారం, తిమ్మంపేట తదితర గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జిలు, గ్రామ కమిటీల సమన్వయంతో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మ్యానిఫెస్టోను, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ములుగు ఎమ్మెల్యేగా బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మార్పుల వెంకట్‌రెడ్డి, రాజేందర్, మధుకర్, సాంబయ్య, శ్రీనివాస్, రమణ, లింగయ్య, అర్జున్, శ్రీహరి, రామకృష్ణ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష

## మండల ఎన్నికల ఇన్‌చార్జి సమ్మారావు

గోవిందరావుపేట, నవంబర్ 4 : అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపిన సీఎం కేసీఆర్ పాలనే రాష్ర్టానికి శ్రీ రామరక్ష అని మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు అన్నారు. ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం శనివారం మండలంలోని చల్వాయిలో గ్రామ శాఖ అధ్యక్షుడు నాగు పూర్ణచందర్‌రావు, నాయకులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ, గతంలో అందించిన సంక్షేమ పథకాలను తెలుపుతూ బడే నాగజ్యోతికి ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు సముచిత న్యాయం కల్పిస్తూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. పింఛన్‌దారులు, రైతులు, మహిళలు మూడో సారి కూడా కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు. మండలంలో ఎన్నికల ప్రచారం ఊపందుకున్నదని, ప్రతీ గ్రామంలో ప్రజలు బ్రహ్మరథం పడుతూ నాగజ్యోతిని గెలిపిస్తామని హామీ ఇస్తున్నట్లు ఆయన వివరించారు. కాగా, చల్వాయిలో జరిగిన ప్రచారంలో దివ్యాంగుడు విలుకొండ సదానందం పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, మండలాధ్యక్షుడు సూరపనేని సాయికుమార్, సర్పంచ్ ఈసం సమ్మయ్య, భూరెడ్డి మధు, ఓదెలు, సంజీవ, గట్టయ్య, సాంబశివరావు, కనకయ్య, ప్రసాద్, భద్రయ్య, మహేందర్, జ్యోతి, మంజుల, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న సమ్మారావు

# పోలింగ్ కేంద్రాల్లో వసతుల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న తహసీల్దార్

ఏటూరునాగారం, నవంబర్ 4 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సృజన్‌కుమార్ శనివారం సందర్శించారు. ఈ నెల 30న ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన వసతి, సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం, దివ్యాంగులు, వృద్ధులు పోలింగ్ బూత్‌లోకి వెళ్లేందుకు నిర్మించిన ర్యాంప్‌లు, మెట్లు తదితర వివరాలను తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంఆర్‌ఐ శ్రీనివాస్ తదితరులున్నారు.



మంగపేట : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి



తాడ్వాయి : బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి

# బీఆర్ఎస్‌లోకి వలసల పరంపర

- జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి సమక్షంలో పలు పార్టీల కార్యకర్తలు చేరిక
- నాగజ్యోతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ..

మంగపేట, నవంబర్ 4 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వివిధ పార్టీల నుంచి వలసల పరంపర కొనసాగుతున్నది. ఇందులో భాగంగా మండలంలోని బోరునర్సాపురం, మంగపేట, కమలాపురానికి చెందిన వివిధ పార్టీల నాయకులు ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా, వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు నచ్చి తాము బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. చేరిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ కోఆప్షన్ సభ్యుడు యూనస్, కొండూరి పద్మావతి, బోరునర్సాపురానికి చెందిన వివిధ పార్టీల నుంచి యాభై మంది ఉన్నారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, మండల ఇన్‌చార్జి తుమ్మ మల్లారెడ్డి, నర్రా శ్రీధర్, నూనె లింగయ్య, తుక్కాని శ్రీనివాస్, రావుల రమణ, యర్రంశెట్టి రామకృష్ణ, మూగల రమేశ్, దుర్గం ఏకాంతం, నర్రా కిషోర్, భూక్యా రాములు, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ..**

తాడ్వాయి : మండలంలోని ఊరట్టం కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ సోలం వెంకటేశ్వర్లు-నాగమణి దంపతులు శుక్రవారం రాత్రి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ములుగు అభ్యర్థి నాగజ్యోతి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్లలో నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. వారి వెంట నార్లాపురం ఎంపీటీసీ కుక్కల శ్రీను, ఊరట్టం సర్పంచ్ గొంది శ్రీధర్, శివరాజ్ ఉన్నారు.

# గుప్తనిధుల కోసం తవ్వకాలు

వాజేడు, నవంబర్ 4 : మండలంలోని అయ్యావారిపేట గ్రామశివారులోని పాత శివాలయం సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు గ్రామస్తులు అనుమానిస్తున్నారు. గ్రామానికి దూరంగా ఉన్న శివాలయం పక్కన గుంత తవ్వి అందులో నిమ్మ కాయలు, పసుపు, కుంకుమ వేసి పూజలు చేసిన ఆనవాళ్లుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం రాత్రి ఈ తవ్వకాలు జరిపినట్లు గ్రామస్తులు అంచనా వేస్తున్నారు. అయితే తవ్వకాలు జరిపిన వారు ఎవరనేది తెలియాల్సి ఉందని, పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరిపితే వివరాలు తెలిసే అవకాశం ఉంటుందని గ్రామస్తులంటున్నారు. ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, దీనిపై దర్యాప్తు చేయనున్నట్లు పేరూరు ఎస్సై గొర్ల రమేశ్ తెలిపారు.



శివాలయం సమీపంలో తవ్విన గుంత

## బదిలీపై వెళ్లిన

# లెక్చరర్లకు సన్మానం

వాజేడు, నవంబర్ 4 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వర్తించి ఇటీవల బదిలీపై వెళ్లిన లెక్చరర్లు చెరకు భూమక్క, భూక్యా నాగేశ్వరరావు, గంజి రమేశ్, గంటా కృష్ణ, పోరళ్ల మారేశ్వరరావును శనివారం కళాశాల ప్రిన్సిపాల్ కోగిల విజయకుమార్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. వారి సేవలను కొనియాడి అభినందించారు. కార్యక్రమంలో లెక్చరర్లు డాక్టర్ అమ్మిన శ్రీనివాసరాజు, గజ్జి శీనయ్య, అవంతి, ఆదిలక్ష్మి, రాజు, రాజు, రాంబాబు, సుమన్, నరసింగరావు, సంధ్య, అనిత స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కు వినియోగంపై అవగామన కల్పిస్తున్న కళాకారులు

# ఓటు హక్కుపై కళాప్రదర్శన

వెంకటాపూర్, నవంబర్ 4 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఓటు హక్కు వినియోగంపై కళాప్రదర్శన నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి రాగుల శంకర్ బృందం ఓటు వినియోగంపై ఆటపాటలతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు గోల్కొండ బుచ్చన్న, రేలా విజయ్, ఈర్ల సాగర్, ఎండీ రహీముద్దీన్, కనకం రాజేందర్, అమ్ముపాట తిరుపతి, రేలా కుమార్, రామంచ సురేశ్, ఉగ్రాతి భాస్కర్, గోల్కొండ నరేశ్, కామెర దీపక్, రాము, శోభ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.